క్లుప్తంగా

రైతుల అభివృద్ధికి కృషి



జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్

జమ్మికుంట: రైతులకు ఎరువులు, విత్తనాలు, పంట రుణాలు అందిస్తూ ప్రాథమిక సహకార సంఘం (పీఏసీఎస్) రైతుల అభివృద్ధికి కృషి చేస్తుందని పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ అన్నారు. మంగళవారం జమ్మికుంట పీఏసీఎస్ వార్షికోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. జమ్మికుంట సొసైటీ పరిధిలోని మోత్కులగూడెం, మాచనపల్లి, జగ్గయ్యపల్లి, ఎడ్లపల్లి, అబాది జమ్మికుంట, పెద్దంపల్లి, రంగమ్మపల్లి , కేశపురం గ్రామాలతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మామిడి తిరుపతి రెడ్డి, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, సీఈఓ ఒజ్జ రవీందర్, డైరెక్టర్లు మిరుపాల తిరుపతిరావు, రాజయ్య, తిరుపతి, తింగారావు, శ్రీలత, పింగిళి సత్తిరెడ్డి, సిబ్బంది తిరుపతి, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య పరీక్షలు



పుస్తకం ఆవిష్కరిస్తున్న ఐఎంఏ వైద్యులు

జమ్మికుంట: పట్టణంలోని సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో డాక్టర్ ఉడుగుల సురేశ్, ఐఎంఏ ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహ (షుగర్) దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. మధుమేహ వ్యాధిపై స్వీయ నిర్వహణ అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ అంకం సుధాకర్, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ మూశం సురేశ్, డాక్టర్ కిషోర్, డాక్టర్ ప్రణీత, అనిత, ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

గంగాధర: మండలకేంద్రంలోని వివేకానంద విద్యాలయం పూర్వ విద్యార్థి కెస్బోబాల్ గేమ్ చాంపియన్ టీం మెంబర్ ఎడవెల్లి అనిల్‌కుమార్‌ను లయన్స్‌క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి, డైరెక్టర్ అనంతరెడ్డి, నర్సింగరావు, లయన్స్‌క్లబ్ మెంబర్స్ ఆళ్ల విజయేందర్ రెడ్డి, ఇప్పలపల్లి శంకరయ్య, ఉడుత శ్రీనివాస్, పోలు సమ్మయ్య, వేముల మల్లేశం, రావుల సతీశ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాలపై నిఘా

- పాత నేరస్తులపై ప్రత్యేక దృష్టి
- ఇప్పటివరకు 380 మంది బైండోవర్
- అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చర్యలు



వీణవంకలో కేంద్ర బలగాల కవాతును ప్రారంభిస్తున్న పోలీస్ అధికారి (ఫైల్)

వీణవంక : ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలను అధికారులు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. ఓటర్లు తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. వీణవంక మండలం జిల్లాలోనే సమస్యాత్మక మండలం కావడంతో పోలీస్, రెవెన్యూ అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని ఈసారి ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే సమస్యాత్మక గ్రామాల్లో ఎస్సై ఆసిఫ్ పర్యటించి ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు.

55 పోలింగ్ కేంద్రాలు..

మండలంలో 26 గ్రామ పంచాయతీలుండగా, 55 పోలింగ్ కేంద్రాలు, 42,468 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 20,814మంది పురుషులు, 21,653 మంది మహిళలు, ఒకరు ఇతర ఓటర్లు ఉన్నారు. పురుషుల 839 మంది కంటే మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. తహసీల్దార్ తిరుమల్‌రావు ఇప్పటికే పలుమార్లు వివిధ శాఖల అధికారులకు ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు.

కేంద్ర బలగాల కవాతు..

చల్లూరు, మల్లారెడ్డిపల్లి, బ్రహ్మణపల్లి, వీణవంక, నర్సింగాపూర్, వల్భాపూర్ , హిమ్మత్‌నగర్, బేతిగల్ గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా అధికారులు గుర్తించారు. ఈ గ్రామాల్లో రౌడీషీటర్లు, పాత నేరస్తులకు శాంతి భద్రతలపై అధికారులు అవగాహన కల్పించారు. ఇప్పటివరకు మండలవ్యాప్తంగా 380 మంది రౌడీషీటర్లు, బెల్ట్‌షాపు నిర్వాహకులు, పాత నేరస్తులను అధికారులు గుర్తించి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. బెల్ట్‌షాపు నిర్వాహలకుపై ప్రత్యేక నిఘా పెట్టారు. బైండోవర్ అయిన వ్యక్తులు ఎన్నికల నియామవళి ఉల్లంఘిస్తే తీవ్ర చర్యలు ఉంటాయని అధికారులు చెబుతున్నారు. ప్రతిఒక్కరూ ఎన్నికల నియమావళిని పాటించాలని ఎస్సై ఆసిఫ్ సూచిస్తున్నారు. ఇప్పటికే మండలవ్యాప్తంగా కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి.

వీణవంక మండలంలో సమస్యాత్మక గ్రామాల వివరాలు

సమస్యాత్మక గ్రామాలు	08
ఇప్పటి వరకు బైండోవర్లు	380
మొత్తం గ్రామాలు	26
పోలింగ్ కేంద్రాలు	55
మొత్తం ఓటర్లు	42468

అవగాహన కల్పించాం

ఎన్నికల నియమావళిలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రతిఒక్కరూ ఓటును వినియోగించుకునేలా గ్రామాల్లో అవగాహన కల్పించాం. సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఉంటుంది. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం. అన్నిశాఖల అధికారులకు ఇప్పటికే ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించాం. ఓటర్లు తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి.

– తిర్మల్‌రావు, తహసీల్దార్, వీణవంక

విద్యార్థులు లక్ష్యసాధనకు కృషిచేయాలి



మాట్లాడుతున్న జడ్జి నాగేశ్వర్‌రావు

హుజూరాబాద్ : విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్య సాధనకు కృషిచేయాలని సీనియర్ సివిల్ జడ్జి డీవీ నాగేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని మాంటిస్సోరి ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీతా షాజు అధ్యక్షతన బాలల దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు న్యాయశాఖలో ఉండే వివిధ అంశాల గురించి వివరించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సెల్‌ఫోన్ మోజులో పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యన్ని ఎంచుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి అలేఖ్య, అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు అరుణ్‌కుమార్, న్యాయవాదులు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి



పట్టణంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

- ఏసీపీ జీవన్‌రెడ్డి
- జమ్మికుంటలో పోలీసుల కవాతు

జమ్మికుంట: రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు ప్రజలు సహకరించాలని హుజూరాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని పురవీధుల గుండా పోలీసులు, బీఎస్ఎఫ్ బలగాలతో పట్టణ సీఐ బొర్గటి రమేశ్ ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ కోసం మూడు కంపెనీల బీఎస్ఎఫ్ బలగాలు నియోజకవర్గానికి చేరుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పోలీసు బందోబస్తు కొనసాగుతుందన్నారు. శాంతి భద్రతలు కాపాడడమే లక్ష్యంగా పోలీసులు పనిచేస్తారన్నారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో హుజూరాబాద్, జమ్మికుంట రూరల్ సీఐలు బొల్లం రమేశ్, కిషోర్, ఎస్సైలు శ్రీధర్, రాజేశ్, ఏఎస్సైలు, పోలీసులు, బీఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నాయి.



ఇల్లందకుంట : ఉపాధ్యాయినులుగా వ్యవహరించిన విద్యార్థినులతో టీచర్లు



మానకొండూర్ రూరల్ : కస్తూర్బా పాఠశాలలో..



రామడుగు: చిల్డ్రన్స్ డేలో పాల్గొన్న ప్రగతి పాఠశాల విద్యార్థినులు



హుజూరాబాద్ రూరల్ : విద్యార్థుల నృత్యాలు

ఘనంగా బాలల దినోత్సవం

చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మంగళవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.

– మానకొండూర్ రూరల్/హుజూరాబాద్ రూరల్/ ఇల్లందకుంట/ శంకరపట్నం/ గంగాధర/ రామడుగు :



గంగాధర : సాయివిన్నర్స్ పాఠశాలలో..

బియ్యం అందజేత



బియ్యం అందజేస్తున్న పద్మశాలీ సంఘం సభ్యులు

గన్నేరువరం: మండలంలోని జంగపల్లి గ్రామానికి చెందిన, మాజీ ఎంపీటీసీ సభ్యుడు జక్కని ఆంజనేయులు ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మంగళవారం మండల పద్మశాలీ సంఘం సభ్యులు పరామర్శించి 25 కిలోల బియ్యం అందజేశారు. ఆయన మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ మండల అధ్యక్షుడు గుంటుక లింగయ్య, ప్రధాన కార్యదర్శి బూర శ్రీనివాస్, కోశాధికారి బొల్లి రవీందర్, కార్యవర్గ సభ్యులు వొడ్నాల నర్సయ్య, గాజుల లక్ష్మణ్, వెల్ది తిరుపతి, వంగ సంపత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నియామకం

చొప్పదండి: కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శులుగా కాట్నపల్లి గ్రామానికి చెందిన చుప్ప శ్రీనివాస్, దేశాయిపేటకు చెందిన పెరుమాండ్ల రవీందర్‌ను నియమించినట్లు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పురం రాజేశం తెలిపారు. తమ నియామకానికి సహకరించిన నేతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రధాన కార్యదర్శిగా..

కొత్తపల్లి: కాంగ్రెస్ పార్టీ కొత్తపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా మండలంలోని చింతకుంటకు చెందిన పిట్టల హరికృష్ణను నియమించినట్లు మండల అధ్యక్షుడు స్వామిగౌడ్ తెలిపారు. జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని సూచించారు.

పోస్టర్ ఆవిష్కరణ

విద్యానగర్ (కరీంనగర్): అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జమాతే ఇస్లామీ హింద్ కరీంనగర్‌శాఖ ఆధ్వర్యంలో 'ఓటుహక్కు విలువ' 'ప్రాముఖ్యత'వివరిస్తూ రూపొందించిన పోస్టర్‌ను మంగళవారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో షోయబ్ అహ్మద్ ఖాన్, జమాతే ఇ స్లామీ ,జిల్లా అధ్యక్షులు హబీబ్ ఉన్నిస లతీఫ్, జ మాత్ ఇస్లామీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అజీజ్ మహమ్మద్, మహమ్మద్ మొయిద్ హమీద్ పాల్గొన్నారు.



నిత్యం వెలుగుతూ..

చిగురుమామిడి: మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆవరణలో ఉన్న విద్యుత్ స్తంభంపై విద్యుద్దీపాలు రాత్రి, పగలు వెలుగుతూనే ఉన్నాయి. పంచాయతీ పాలకవర్గం ఆన్ ఆఫ్ స్విచ్ బోర్డును ఏర్పాటు చేయకపోవడంతో నిత్యం వెలుగుతున్నాయి. మండలకేంద్రంలో మరిన్ని విద్యుత్ స్తంభాలపై నిరంతరం విద్యుద్దీపాలు వెలగడంతో గ్రామ పంచాయతీ నుంచి వేలకు వేలు బిల్లులు చెల్లిస్తున్నారు. ఇప్పటికైనా ఆన్ ఆఫ్ స్విచ్ బోర్డులను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

నెహ్రూ ఆలోచనలతోనే దేశం అభివృద్ధి



నెహ్రూ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కరీంనగర్‌కార్పొరేషన్: తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఆలోచనల విధానంతోనే దేశాభివృద్ధి సాధ్యమైందని పీసీసీ నాయకుడు వైద్యుల అంజన్ కుమార్ అన్నారు. నెహ్రూ జయంతిని పురస్కరించుకొని మంగళవారం డీసీసీ కార్యాలయంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అంజన్‌కుమార్ మాట్లాడుతూ.. నెహ్రూ చేసిన కార్యక్రమాలే దేశాన్ని ప్రగతి వైపు నడిపించేందుకు దోహదం చేశాయన్నారు. ఆయన ముందుచూపుతోనే నాగార్జునసాగర్, బాక్రానంగల్, శ్రీరాంసాగర్ వంటి ప్రాజెక్టులు నిర్మించారన్నారు. రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ అంబేడ్కర్‌ను ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి నెహ్రూ అని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మడుపు మోహన్, మునిగంటి అనిల్, ముస్తాక్ హైమద్, బొబ్బిలి విక్టర్, మన్నే జీవన్, సలీమొద్దీన్, వంగల విద్యాసాగర్, నాగుల సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ



కేక్ కట్‌చేస్తున్న ఆశాజ్యోతి సొసైటీ బాధ్యులు

కరీంనగర్‌టౌన్: బాలల దినోత్సవం సందర్భంగా కరీంనగర్ ఆశాజ్యోతి పాజిటివ్ పీపుల్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని ఏఆర్‌టీ సెంటర్‌లో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణప్రసాద్ చేతుల మీదుగా అనాథ పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నారాయణ, సొసైటీ అధ్యక్షురాలు మమత, సీఎస్‌సీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రామకృష్ణ, ఏఆర్‌టీ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన మాట తప్పదు

- హుజూరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి వొడితెల ప్రణవ్



మల్లన్నపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ప్రణవ్



మాట్లాడుతున్న వొడితెల ప్రణవ్

వీణవంక/కమలాపూర్: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని, మాట ఇస్తే తప్పదని హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వొడితెల ప్రణవ్ అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి, మల్లన్నపల్లి, ఘన్ముక్కుల, కిష్టంపేట, దేశాయిపల్లి, మల్లారెడ్డిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తుచేశారు. ఘన్ముక్కుల, మల్లన్నపల్లి గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో చింతల శ్యాంసుందర్‌రెడ్డి, కర్ర భగవాన్‌రెడ్డి, సాహెబ్ హుస్సేన్, మండల గణేశ్, మండల రాజు, గాజుల శ్రీనివాస్, నసీరొద్దిన్, హకీమ్, ఉపేందర్‌రెడ్డి, తాళ్లపల్లి సమ్మయ్య, చింతిరెడ్డి కోమల్‌రెడ్డి, మండల మహేందర్ ఉన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం

అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని వొడితెల ప్రణవ్ అన్నారు. కమలాపూర్ మండలం శంభునిపల్లి, కానిపర్తి, దేశరాజుపల్లి, ఉప్పల్, ఉప్పులపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని, ఆ పార్టీలకు ప్రజా సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధి లేదన్నారు. పేపర్ల లీకేజీతో పరీక్షలు రద్దు చేస్తూ నిరుద్యోగులను కేసీఆర్ ప్రభుత్వం మోసం చేస్తోందని, అవినీతిని ప్రశ్నించకుండా ఉండేందుకు యువతను తప్పుదారి పట్టిస్తోందన్నారు. మహిళలు, యువత కాంగ్రెస్ వైపు చూస్తుంటే బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ పథకాలు రావని భయపెడుతున్నారని, ఎవరికీ భయపడొద్దు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండపు చరణ్‌పటేల్, నాయకులు తవుటం రవీందర్, దేశిని ఐలయ్యగౌడ్, బాలసాని రమేశ్‌గౌడ్, పొడేటి భిక్షపతి, ప్రసాద్, కొండ రమేశ్, హనుమాన్ ప్రసాద్, వంశీధర్‌రావు, మనీశ్, కృష్ణ, శివకృష్ణ, మహేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



కరీంనగర్‌రూరల్: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ మండలం నగునూరులో మంగళవారం ఉచిత డయాబెటిస్ వైద్యశిబిరం నిర్వహించారు. 150 మందికి రక్తపరీక్షలు చేసి 20 మందికి బీపీ, 15 మందికి షుగర్ ఉన్నట్లు నిర్ధారించారు. అనంతరం వ్యాధి నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు కుమార్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భీంరెడ్డి పాల్గొన్నారు.